ఎలా ఎలా.. ఎలా ఎలా.. ఎలా తెలుపను, ఎదలోను ప్రేమను, మృదువైన మాటను.. ||2||

గాలిలోన వేలితోటి రాసి చూపనా.. నేల మీద సిగ్గు ముగ్గు వేసి చూపనా...

వాలు జడల కాగితాన విరజాజుల అక్షరాలూ పేర్చి, కూర్చి, చూపనా...

ఎలా ఎలా.. ఎలా ఎలా.. ఎలా తెలుపను, ఎదలోను ప్రేమను, మృదువైన మాటను..

రామచిలక గోరువంక బొమ్మ గీసి తెలుపనా,

రాధకృష్ణుల వంక చేయి చూపి తెలుపనా,

చిరునవ్వుతో తెలుపన.. కోన చూపుతో తెలుపనా,

నీళ్ళు నవిలి తెలుపనా, గోళ్ళు కొరికి తెలుపనా, తెలుపకనే తెలుపనా.....

ఎలా ఎలా.. ఎలా ఎలా.. ఎలా తెలుపను, ఎదలోను ప్రేమను, మృదువైన మాటను..

కాలివేళ్ళు నేలమీద రాసి చూపనా,

నా చీర కొంగు తోటి వేలు చుట్టి చెప్పనా,

కూనలమ్మ పాటలో రాయబరమంపనా,

గాలికైనా తెలియకుండా మాట చెవిని వేయన.. నాలో ప్రాణం నీవనీ...........

ఎలా ఎలా.. ఎలా ఎలా.. ఎలా తెలుపను, ఎదలోను ప్రేమను, మృదువైన మాటను.. ||2||

గాలిలోన వేలితోటి రాసి చూపనా.. నేల మీద సిగ్గు ముగ్గు వేసి చూపనా...

వాలు జడల కాగితాన విరజాజుల అక్షరాలూ పేర్చి, కూర్చి, చూపనా...

ఎలా ఎలా.. ఎలా ఎలా.. ఎలా తెలుపను, ఎదలోను ప్రేమను, మృదువైన మాటను..

ఎదలోను ప్రేమను, మృదువైన మాటను..

www.telugulyrics.org